ప్రయాణం

అందరికీ శుభోదయం.

నేను, షేక్ సుభాని. శ్రీ వేణు గోపాలస్వామి సంస్కృత ఉన్నత పాఠశాల చేకూరపాడు, 1984 సంవత్సరం పదవ తరగతి విద్యార్థులలో నేను ఒకడిని. మేము నలభై మంది విద్యార్థులము. ముందు మరియు తర్వాత విద్యార్థులతో పోల్చు కుంటే మాదే పెద్ద బ్యాచ్ అనుకుంటున్నాను. సుమారుగా నలభై సంవత్సరాలకు పాఠశాల వజ్రోత్సవ శుభ సందర్భంలో మేము కలుసుకోబోతున్నందుకు నాకు చాలా సంతషంగా ఉన్నది.

ముందుగా నలమోతు వెంకటేశ్వర్లు (విప్లవం పాటలు బాగా పాడేవాడు) నాకు ఫోన్ చేసి పాఠశాల వజ్రోత్సవం ఉన్నది, ముత్తన సుబ్బారావు నీకు ఫోన్ చేసి అన్ని విషయాలు చెబుతాడు అని అన్నాడు. వెంటనే సుబ్బారావు ఫోన్ చేసి వజ్రోత్సవం గురుంచి చెప్పినాడు. ఒకరి గురించి ఒకరు చెప్పు కుంటున్నప్పుడు చాలా సంతోషం కలిగింది.

ఆ తర్వాత 1984 Xth Class Batch , WhatsApp Group ఏర్పాటు చేసిన తర్వాత ఒకరి తర్వాత ఒకరి మొబైల్ నెంబరు కలుపుతూ ఉంటే చిన్ననాటి రోజులు ముఖ్యంగా పాఠశాల మధురస్మృతులు గుర్తుకు వచ్చినవి. ముఖ్యంగా ఈ Group రూపొందించిన మరియు అందరినీ ఒక వేదిక మీదికి తెస్తున్న వారికి నా హృదయ పూర్వక అభినందనలు.

నా గురుంచి చెప్పాలంటే నేను చదువులో బాగా ముందు ఉన్నందున, ఆంజనేయులు మాస్టారు (Throvagunta) నన్ను Chekurapadu తీసుకొని వెళ్ళి ఫిఫ్త్ క్లాస్ exam (6th class entrance exam) రాయించారు, అలా ఫిఫ్త్ క్లాస్ చదవకుండా నేరుగా ఆరవ తరగతి లో చేరినాను. ఆరవ తరగతిలో సోషల్ స్టడీస్ కి బదులు సంస్కృతం తీసుకున్నాను. 8 తరగతి నుండి సోషల్ స్టడీస్ తీసుకున్నాను. స్కూల్ కు ప్రైవేట్ బస్లో రోజూ వెళ్లి వచ్చేవాన్ని. మా ఇంటి దగ్గర మీరాస మరియు మస్తాన్ అని అన్నయ్య వరస వాళ్లు నన్ను సైకిల్ పై స్కూల్ వరకు వదిలే వారు. మా ఊరినుండి sixth class నకు నేనుఒక్కడినే. మా

సీనియర్స్ Throvagunta నుండి భాస్కర్ రెడ్డి, రమేష్, వెంకటేశ్వర్లు, సీత, సుభాషిణి, అమరవాణి , సుబ్బారావు చాలా మంది చేకూరపాడు School నకు బస్సులో, సైకిల్ మీద, నడిచి వస్తుండే వాళ్లు.

8th క్లాస్ నుండి Throvagunta నుండి సయింపు శ్రీను, రావూరి శ్రీను, దేవరంపాటి శ్రీను, ఖాసిం, పాలగుడి శ్రీను మరియు Prasunnamba, శ్రీదేవి వచ్చారు. మా సీనియర్స్ మరియు మేము అందరం కాలి నడకన చేరుకునే వాళ్ళం. మధ్యలో నేలకుంట చెరువు దగ్గరి నుండి పొలాల్లో గుండా వచ్చేవాళ్ళం . వర్షం పడినప్పుడు బస్ రూట్ ద్వారా వచ్చేవాళ్ళం. దేవరంపాటి శ్రీను అయితే నాకు జామకాయలు, మామిడి కాయలు ఇచ్చేవాడు (తోటలో దొంగిలించి తెచ్చినివి, స్కూల్ ఎగ్గొట్టి వెళ్ళేవాళ్ళు, మరుసటి రోజు సుబ్బారావు మాస్టారు మరియు గురవయ్య హెడ్ మాస్టారు బడిత పూజ చేసేవాళ్ళు. చాలా సరదాగా ఉండేది) నన్ను సైకిల్ పై స్కూల్ వరకు తీసుకెళ్ళేవాడు. నేనంటే చాలా ఇష్టం. దారిలో చాలా విషయాలు మాట్లాడుకుంటూ వెళ్ళేవాళ్ళం. పాలగుడి శ్రీను ఎక్కువగా సినిమాలు గురించి మాట్లాడే వాడు. మేము మధ్యాహ్నం భోజనం తెచ్చుకొని స్కూల్ ముందున్న అశోక చెట్ల కింద తినేవారం. కూరలు పంచుకుని తినేవాళ్ళం.

ప్రతి రోజూ బాల్ బ్యాడ్మింటన్ ఆడేవాళ్ళం. అప్పుడప్పుడు బేస్ బాల్, ఖో ఖో ఆడేవాళ్ళం. కొంత మంది కబడ్డీ ఆడేవాళ్ళు . PT మాస్టారు గోపాల్ రావు గారు వచ్చిన తరువాత ఎక్సర్ సైజ్ మరియు ఆటల మీద ఎక్కువ శ్రద్ధ చూపించారు. నా వరకైతే సుబ్బారావు మాస్టారు నన్ను బాల్ బ్యాడ్మింటన్ లో బాగా ప్రోత్సహించి నారు. Bat కొని ఇచ్చినట్టుగుర్తు. మాస్టర్స్ కూడా బాల్ బ్యాడ్మింటన్ ఆడే వాళ్ళు. సూర్య కుమారి మేడం గర్ల్స్ తో టెన్నికాయిట్, ఖో ఖో ఆడేవారు.

నిడమానూరు, ఇనమనమెళ్ళూరు వెళ్ళి బ్యాట్మింటన్, కబడ్డి లో గెలిచాం. స్కూల్ తరుఫున రుద్రవరం గ్రామం లో జరిగిన tournament లో బ్యాట్మింటన్ విజేతలుగా ట్రోఫీతో వచ్చాము. Devarampaati శ్రీను లాంగ్ జంప్, హై జంప్ లో winner. అమ్మాయిలు పద్మ, మాలతి, ఉష, రేణుక కూడా టెన్నికాయిట్ లో runners గా ట్రోఫీ తీసుకొని స్కూల్ కి

వచ్చినప్పుడు స్కూల్లో సంబరం చేసుకున్నాం. ఇదంత ninth class లో జరిగింది. మా క్లాస్ నుండి ఎక్కువ మంది వెళ్ళినాము. ఇది మా అందరికీ గర్వ కారణం.

ఇక మాస్టర్స్ గురుంచి చెప్పాలంటే నా వరకు సుబ్బా రావు మాస్టారు మరియు సూర్య కుమారి మేడం చాలా ఇష్టం. వారిద్దరూ నా మీద ఎక్కువ శ్రద్ధ చూపించారు. సుబ్బారావు మాస్టారు పదవ తరగతిలో నాకు నోట్ బుక్స్ కొనిచ్చారు, వాళ్లింటికి కూడా వెళ్ళేవాడిని. డైలీ వచ్చి పాలు తాగమనే వాళ్లు. Ongole తీసుకొని వెళ్ళి passport size photo తీయించారు. Group photo కు కూడా డబ్బులు ఇచ్చారు. Composite maths students group photo, Ongole ట్రంక్ రోడ్ స్టార్ స్టూడియోలో తీసుకున్నాం. ఆరోజు మా మిత్రుడు పోకూరి వెంకట్రావు మాత్రం రాలేదు. Group photo లో లేనందుకు చాలా బాధ వేసింది. సూర్య కుమారి మేడం అయితే ఇంట్లో two months ఉండనిచ్చారు. ఉదయం వేడి వేడి టిఫిన్ మధ్యాహ్నం మరియు రాత్రి వేడి వేడి భోజనం పెట్టినారు. రాత్రి study hours తర్వాత స్కూల్ లో నిద్రించే వాళ్లము. Study hours లో కూడా మాస్టర్స్ ఉండేవాళ్ళు. ఆ రోజుల్లో మాస్టర్స్ చాలా శ్రద్ధతో చదువు చెప్పేవాళ్ళు. హిందీ మాస్టారు కూడా హిందీ ప్రాథమిక మరియు మాధ్యమిక exams వ్రాయించి నారు. హిందీ certificates ఇచ్చేటప్పుడు Higher exams కి కావలసిన బుక్స్ మరియు exam fee కూడా తనే ఇస్తానని అందరిముందు చెప్పారు. కాని నేను ఎందుకు వ్రాయలేదో గుర్తులేదు. వెంకటేశ్వర్లు మాస్టారు, నరసింహారావు మాస్టారు మరియు సారంగపాణి మాస్టారు, సుధాకర్ మాస్టారు, రామారావు మాస్టారు వారి dedication, విద్యార్థుల పట్ల వారు చూపించే ప్రేమ మరియు teaching methods వల్లనే ఈరోజు మనమందరము ఒక మంచి position లో వున్నామని గట్టిగా చెప్పగలను. చివరగా గురవయ్య హెడ్ మాస్టారు మా మిత్రుడు ఉషా కిరణ్ కి తండ్రి కావటం మేము అందరం గర్వించే విషయం. గురవయ్య హెడ్ మాస్టారు స్కూల్ నడిపిన విధానం, స్టూడెంట్స్ పట్ల కఠినంగా ఉంటూనే మంచి మార్గంలో నడిపించారు. అందరు బాగా చదువుకోవాలి మంచి position లో ఉండాలి అనే వాళ్లు. ప్రతి బెంచ్ లో ఒక మంచి అవగాహన శక్తి గల స్టూడెంట్ ని వుంచి weak students' పట్ల శ్రద్ధ తీసుకునేవారు.

సూర్య కుమారి Madam అందరిచేత gardening పనులు చేయించే వాళ్ళు. మోడల్ parliament నిర్వహించారు. స్పీకర్ గా Head మాస్టారు గారు, కొందరు స్టూడెంట్స్

మంత్రులుగా, కొందరు ప్రతిపక్షం ఎంపీలుగా , క్వశ్చన్  అండ్ ఆన్సర్, ఇదంతా చాలా సరదాగా జరిగింది. ఇదంతా సుబ్బారావు మాస్టారు మిగతా మాస్టర్ల సహాయంతో జరిగింది. అలాగే ఒకరోజు వెంకటేశ్వర్లు మాస్టారు గారు ' కలం' గొప్ప 'హలం' గొప్ప అని డిబేట్ కూడా పెట్టినారు.

ఇవి కొన్ని మధుర స్మృతులు మాత్రమే. ప్రస్తుతం మనం ఏ position లో ఉన్నా, మన స్కూల్, మన గురువులను మర్చి పోకూడదు. మనకు చదువు చెప్పిన గురువులు అందరికీ మనమందరం జీవితాంతం రుణపడి ఉండాలి.

ఈ వజ్రోత్సవ వేళ అందరికి నా శుభాకాంక్షలు. ముఖ్యంగా ఈ వేడుక కోసం గత మూడు నెలలుగా శ్రద్ధగా పనిచేస్తున్న వారందరికీ పేరు పేరున ధన్యవాదాలు.  సమయాభావం వలన అందరిగురించి వ్రాయలేక పోతున్నందుకు మిత్రులు, గురువులు క్షమించాలి

ఇది నా ప్రయాణం. Throvagunta నుండి చేకూరపాడు వరకు. వజ్రోత్సవ వేళ కోసం ఎంతో ఉత్సుకతో ఎదురుచూస్తున్నాను.

మీ అమూల్య మైన సమయాన్ని కేటాయించినందుకు ధన్యవాదాలు.

అందరికీ 2024 నూతన సంవత్సర శుభాకాంక్షలు. అందరు మీ కుటుంబ సభ్యులతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ

Shaik Subhani.

1984, 10th Class Batch.